


రాజ అనిరుధ్ శ్రీరామ్‌కు కలెక్టర్ అభినందనలు

తిరుపతి టౌన్ : జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అతి చిన్న వయస్సు నుండి వివిధ విద్యా రంగ పోటీలు ఒలింపియాడ్‌లో ప్రతిభ కనబరచి అవార్డులు పొందిన రాజ అనిరుధ్ శ్రీరామ్ (ప్రస్తుత వయస్సు 8 సంవత్సరాలు) ను కలెక్టర్ కె వెంకట రమణ రెడ్డి సోమవారం తన ఛాంబర్ నందు అభినందించారు. అబ్బాయి తండ్రి సాకేత్ రామ్, తల్లి అంజనా శ్రావణి కలెక్టర్ కు వివరిస్తూ విద్యార్థి ప్రస్తుతం తిరుపతిలోని ఎడిఫై స్కూల్ నందు 4వ తరగతి చదువుతున్నాడని, జూలై 23, 2023న సింగపూర్ ఇంటర్నేషనల్ మ్యాథ్ ఒలింపియాడ్ ఛాలెంజ్‌నందు వివిధ దేశాల నుండి 2000 మందికి పైగా విద్యార్థులు పాల్గొనగా ఈ పోటీలలో రజత పతకాన్ని గెలుచుకున్నాడని తెలిపారు.



శ్రీనివాస్‌రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి

ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి
చలో పోలక్ష్మమ్మకు అఖిలపక్షం పిలుపు




అఖిల పక్షం సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు

ప్రజాశక్తి - పుత్తూరు , యంత్రాంగం (తిరుపతి జిల్లా)

దళితులు ఆలయంలోకి రావడానికి వీల్లేదని తాళం వేసిన శ్రీనివాస్‌రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని అఖిలపక్షం నేతలు డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో వివక్షను సిపిఎం దృష్టికి తీసుకెళ్లి, చలో పోలక్షమ్మ ఆలయం చేపడతామన్నారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, దళిత హక్కుల పోరాట సమితి డిహెచ్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు డి.మహేష్ సంయుక్త ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం సోమవారం జరిగింది. ఈనెల 22న మంగళవారం ఎస్‌పి, కలెక్టర్‌లను కలిసి వినతిపత్రం ఇస్తామని, గురువారం నిరసన దీక్ష చేపడతామని, 28న ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇస్తామని కార్యాచరణ రూపొందించారు. స్పందించకుంటే సెప్టెంబర్ 3వ తేదీ 'చలో రామకృష్ణాపురం పోలక్ష్మమ్మ గుడి' చేపడతామన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ దళితులు ఆలయానికి రాకూడదని ఆలయానికి తాళం వేసిన ఆలయ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిని వెంటనే అరెస్టు చేసి, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్‌చేశారు. ఆధునిక యుగంలోనూ అంటరానితనం ఏదో ఒక రూపంలో కనిపిస్తూనే ఉందన్నారు. బిహెచ్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంచలయ్య మాట్లాడుతూ గొల్లపల్లి గ్రామంలోని పోలాక్షమ్మ జాతర సందర్భంగా పొంగళ్లు సమర్పించేందుకు దళితులు ఆలయానికి వచ్చారనే కారణంతో ఆలయంలోకి వెళ్లనీకుండా ఆలయ పూజారి దళితులు లోనికి పోకుండా తాళం వేసి వెళ్లిపోయాడన్నారు. ఎంతకీ తాళం తీయకపోవడంతో పోలాక్షమ్మ అమ్మవారికి బయటే పొంగళ్లు పెట్టి మొక్కులు చెల్లించుకుని వెళ్లారన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేశవులు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో దళితులకు ప్రత్యేక సంక్షేమ సంక్షేమ పథకాలు ఏర్పాటు చేశామన్నారు. జనసేన నియోజకవర్గ నాయకులు మెరుపుల మహేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు అవుతున్నా గ్రామాల్లో కులవివక్షలో మార్పు రాలేదన్నారు. రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి కప్పయ్య మాట్లాడుతూ దళితులపై వివక్ష చూపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ధనంజయ, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి సదయ్య, రమేష్, గజపతి, మురగ, నాదమున, రవి, పరిమళ, మంజుల, విజయ్ పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసనలు



కెవిబిపురంలో... సిపిఎం సత్యవేడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి జనార్ధన్, మండల కార్యదర్శి నాగాలాపురం నాగరాజు ఆధ్వర్యంలో తహశీల్దార్ శ్రీదేవికి వినతిపత్రం ఇచ్చారు. కులంపేరుతో దూషించి, వివక్ష చూపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దళిత నాయకులు మీరయ్య, శేఖర్, వెంకటయ్య, శంకరయ్య పాల్గొన్నారు. **బిఎన్ కండ్రిగలో...** కెవిపిఎస్, వ్యకాస ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి తహశీల్దార్ ఛార్లెస్‌కి వినతిపత్రం ఇచ్చారు. నాయకులు ఎస్.రమణయ్య, సుబ్బయ్య, అంకయ్య, బాల గురవయ్య, ఏసుపాదం పాల్గొన్నారు. వెంకటగిరిలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ దళితులకు రక్షణ కల్పించాలన్నారు. **నాగలాపురంలో...**మండల కార్యదర్శి మురగేషన్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి తహశీల్దార్ ప్రసన్నకుమార్‌కు వినతిపత్రం అందించారు. చిన్నమణి, బాలాజీ, సుబ్బయ్య, గోసియా, పద్మ పాల్గొన్నారు.



పోలీసులతో చెరకు రైతు నాయకుల వాగ్వాదం

చెరుకు రైతుల బకాయిలు వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి - పిచ్చా టూరు

చిత్తూరు జిల్లా నింద్ర వద్ద ఉన్న నేతమ్స్ షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్ డిమాండ్ చేశారు. సోమవారం చెరుకు రైతుల సంఘం ఆధ్వర్యంలో నింద్ర క్రాస్ రోడ్ వద్ద రాస్తారోకో జరిగింది .ఈ సందర్భంగా దాసరి జనార్ధన్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా యాజమాన్యం రైతులను మోసం చేసి చెరుకు తోలిన రైతులకు బకాయిలు చెల్లించకనే కాలయాపన చేస్తున్నా అటు జిల్లా అధికారులు గానీ, ఇటు ప్రజాప్రతినిధులు గాని రైతులకు రావాల్సిన 35 కోట్ల రూపాయల సొమ్మును చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. నేతాజీ చెరుకు రైతుల సంఘం నాయకులు ఆదినారాయణ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ చెరుకు రైతుల బకాయిలపై అసిస్టెంట్ కెన్ కమిషనర్ నిర్లక్ష్యం కారణంగానే రైతులు మోసపోయారని, రైతులను మోసం చేసిన యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి రైతులకు రావాల్సిన బకాయిలను చెల్లించే వరకు ఆందోళన కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా నింద్ర ఎస్సై, సీఐలు ఆందోళన కారులను శాంతింపజేసి నింద్ర తహశీల్దార్‌తో, కలెక్టర్‌తో ఫోన్లో సంప్రదించి పది రోజుల్లోపు గట్టి చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు విరమించారు. ఒకానొక సందర్భంలో రైతులకు పోలీసులకు వాగ్వాదం జరిగి రోడ్డు మీదకి వెళ్లి నిరసన తెలియజేసి ఆందోళనలు దిగారు. దీంతో రోడ్డుపై రాస్తారోకో చేయడం వల్ల దాదాపు రెండు కిలోమీటర్ల మేర రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. రైతు నాయకులు గుణశేఖర్ రెడ్డి, రఘునాథరెడ్డి, సుదర్శన్ నాయుడు ప్రకాష్ నాయుడు రైతు సంఘం నాయకులు రామచంద్రారెడ్డి, ముని శంకర్, పాపయ్య పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల బైక్ ర్యాలీలు

ప్రజాశక్తి - వెంకటగిరి, గూడూరు

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్‌చేస్తూ వెంకటగిరి, గూడూరుల్లో బైక్‌ర్యాలీలు సోమవారం జరిగాయి. సిఐటియు జిల్లా కమిటి సభ్యులు వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ కరోనా టైంలో ఫ్రంట్‌లైన్ వారియర్స్‌గా ఉండి ప్రాణాలకు తెగించి సేవ చేశారని, అటువంటివారిని పర్మినెంట్ చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నపుడు మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పారని, జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగానూ హామీ ఇచ్చారని, ఎవరూ వీరి గోడు పట్టించుకోలేదన్నారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయకుండా కార్మిక ద్రోహులుగా మిగిలారన్నారు. పర్మినెంట్ చేసేంత వరకూ పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్, ఉపాధ్యక్షులు టి.సుబ్బయ్య, వెంకటయ్య, ఎస్.ప్రసాద్, మోహన్ పాల్గొన్నారు.

గూడూరులో... ఏ.పి.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సి.ఐ.టి.యు (అనుబంధం) ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు తిరుపతి జిల్లా మున్సిపల్ సంఘం ప్రదాన కార్యదర్శి బి.గోపీనాథ్ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు మాయాబజార్ లోని సి.ఐ.టి.యు కార్యాలయము నుండి బైకు ర్యాలీ నిర్వహించారు. బి.వి.రమణయ్య జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, క్లాప్ ఆటోడ్రైవర్లకు 18,500 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 24న చలో విజయవాడను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎస్.సురేష్, కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, ప్రసాద్, మురళి, మహేంద్ర, మణి, అంకయ్య, శ్రీనివాసులు, కిషోర్, వెంకటరమణ పాల్గొన్నారు.



పాస్‌పోర్ట్ సేవా కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

పాస్‌పోర్ట్ వినియోగదారులకు సరైన మౌళిక సదుపాయాలు లేవని ఫిర్యాదు అందుకొన్న ఎంపీ గురుమూర్తి సోమవారం తిరుపతి ఏఐఆర్ బైపాస్ రోడ్డు నందు ఉన్న పాస్ పోర్ట్ సేవా కేంద్రాన్ని పరిశీలించారు. పాస్ పోర్ట్ సేవా కేంద్రం వద్ద వేచియున్న వినియోగ దారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ప్రధానంగా పాస్ పోర్ట్ సేవా కేంద్రానికి విచ్చేస్తున్న వినియోగదారులు బయట నిలుచుకొనేందుకు షెల్టర్ లేనందు వలన ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఎంపీ



గురుమూర్తి ఈ విషయం గూర్చి పాస్ పోర్ట్ సేవా కేంద్రం అధికారుల దష్టికి తీసుకు వెళ్లగా మరో వారం రోజులలో రీజినల్ పాస్ పోర్ట్ ఆఫీసర్, టీసీఎస్ అధికారులు సంయుక్తంగా పరిశీలించి తగు చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు.


శ్మశానాలపై ప్రత్యేక శ్రద్ధ : కమిషనర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

నగరంలోని శ్మశానవాటికలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కమిషనర్ హరిత అన్నారు. సోమవారం డయల్ యువర్ కమిషనర్, అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమంలో పాల్గొన్నారు. సంతోషమ్మనగర్‌లో ఉన్న శ్మశానంలో అక్రమ నిర్మాణాలను తొలగించాలని రెండు ఫిర్యాదులు అందాయి. నగరంలోని శ్మశానాల్లో శుభ్రత పాటించాలని, వ్యర్థాలు, ముళ్లకంపలు తొలగించాలన్నారు. డయల్ యువర్ కమిషనర్‌కు 20 ఫిర్యాదులు, స్పందనకు 17 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సునీత, మున్సిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారులు కెఎల్ వర్మ, సెక్రటరీ రాధిక పాల్గొన్నారు.

స్పందన అర్జీలు సకాలంలో పరిష్కరించాలి : కలెక్టర్

'స్పందన' కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత కాల వ్యవధి లోపల ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలకు అర్ధవంతంగా పరిష్కారం చూపాలని కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డి.కె. బాలాజీ తో కలిసి స్పందన గ్రీవెన్స్ అర్జీలను స్వీకరించారు. స్పందన ఆన్లైన్ నమోదుతో రసీదులు అందించారు.



'స్పందన'కు 64 ఫిర్యాదులు

తిరుపతి సిటి : తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 64 ఫిర్యాదులు అందాయి. ఎస్పీ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీలు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. సమస్యలకు సానుకూలంగా స్పందించి, ప్రతి ఒక్కరి కేసు విషయాలను కూలంకుషంగా అడిగి తెలుసుకొని, సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం తెలిపి, స్పందన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి న్యాయం చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అలసత్వం వహించకూడదని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు వెంకట్ రావు, కులశేఖర్, విమల కుమారి, పాల్గొన్నారు.



సీనియర్ సిటిజన్లకు సన్మానం

సూళ్లూరుపేట : సూళ్ళూరుపేట డిఓయస్ కాలని పినాకిని నగర్ లో శ్రీహరికోట రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అంతర్జాతీయ సీనియర్ సిటిజన్స్ డేను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షులు యం.శ్రీనివాస్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా 75 వసంతాలు నిండిన 14 మంది సీనియర్ సిటిజన్స్ ను వారి సతీమణిని పుష్పగుచ్ఛము ఇచ్చి దుశ్శాలువ కప్పి మహారాజు టర్బైన్ తో అలంకరించి మెమెంటో ఇచ్చి షార్ కంట్రోలర్ యం. శ్రీనివాస రెడ్డి ఘనంగా సన్మానించారు. షార్ లో రాకెట్టు సర్వీసెస్ లో వారి సర్వీసు మరువలేనిదని గుర్తు చేసారు. ఊపిరితిత్తుల స్పెషలిస్టు డాక్టర్ ప్రేమ్‌దీప్ , గౌరవ అధ్యక్షులు డా ఆదిశేషారెడ్డి, ఉపాధ్యక్షులు ప్రేమనాధరెడ్డి, కామేశ్వర రావ్ పాల్గొన్నారు.

మంగ నెల్లూరులో చెరువు వేలం

సూళ్లూరుపేట : మండల పరిధిలోని మంగ నెల్లూరు పంచాయితి కార్యాలయంలో డి ఎల్ పి ఓ వారి ఉత్తర్వుల మేరకు సోమవారం చెరువు వేలంపాట పాడడం జరిగినది. పిగిలం మురళి తండ్రి రమణయ్య 65వేలు హెచ్చుగా పాట పాడాడు. సదరు వేలం పాటలో ఈవో ఆర్ డి కె.సుధీర్ బాబు, సర్పంచ్ కె.శేఖర్, పంచాయితి కార్యదర్శి సమక్షంలో వేలంపాట నిర్వహించారు.

చిన్నారి వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం...

సూళ్లూరుపేట : చిరంజీవి సేవా సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ పద్మభూషణ్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా నాలుగో కార్యక్రమం సోమవారం విష్ణు అనే నాలుగేళ్ల బాలుడికి కిడ్నీ ఇన్ఫెక్షన్ వైద్య ఖర్చులకు 25,500 రూపాయలు అందించారు. సంఘం అధ్యక్షుడు మా భాష, హరిబాబు, కోటి, శివకుమార్, రేవంత్, కళ్యాణ్, రామ్ సాయి, ప్రసాద్, మనోజ్ పాల్గొన్నారు.

విద్యార్థులను ఆకట్టుకున్న ఫోటో ఎగ్జిబిషన్

తిరుపతి సిటి : భవాని నగర్ లోని శ్రీ వెంకటేశ్వర చిల్డ్రన్స్ హై స్కూల్ విద్యార్థులను ఆంధ్ర ప్రదేశ్ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ (తిరుపతి శాఖ) వారు తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. ఈనెల 19న అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గత మూడు రోజులుగా ప్రెస్ క్లబ్ లో ఈ ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

తిరుపతి టౌన్ : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పక ఓటర్‌గా నమోదు చేసుకోవాలని తిరుపతి ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని ఉపాధ్యాయ నగర్, అన్నమయ్య మార్గ్ లోని రాదే శ్యాం అపార్ట్మెంట్, జీవకోనలో జరుగుతున్న ఇంటింటి సర్వే ను సోమవారం ఎన్నికల సిబ్బందితో కలిసి కమిషనర్ పరిశీలించారు.

మార్కెట్లోకి అప్రిలియా ఎస్ఆర్ స్టార్మ్ 125 బైక్

తిరుపతి సిటీ : ఇటాలియన్ పియాజియో గ్రూప్ అనుబంధ సంస్థ ఐకానిక్ వెస్పా, స్పోర్టీ అప్రిలియా శ్రేణి స్కూటర్ల తయారీదారు అయిన పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ దాని పనితీరు లగ్జరీ పోర్ట్‌ఫోలియోకు ఆసక్తికరమైన జోడింపు చేస్తూ అప్రిలియా ఎస్ ఆర్ స్టార్మ్ 125కి అద్భుతమైన జోడింపును ప్రకటించింది. ఈ సందర్భంగా .పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో 2 డబ్ల్యు డొమెస్టిక్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అజయ్ రఘువంశీ మీడియాతో మాట్లాడుతూ కొత్త స్కూటర్ 4 రంగులు – మాట్ బ్లాక్, మ్యాట్ రెడ్, మ్యాట్ ఎల్లో గ్లోసీ వైట్ – లో లభిస్తుంది అన్నారు.

తృణధాన్యాలతో కేకు తయారీపై శిక్షణ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

అత్యధిక పోషక విలువలుగల తృణధాన్యాలతో (మిల్లెట్స్) తో ఆరోగ్యకరమైన కేకులు, కుకీస్ తయారీ విధానంపై మహిళలకు అఖిల భారత మహిళా వ్యాపారవేత్తల సమాఖ్య ఆధ్వర్యములో రెండు రోజులు ఇచ్చే శిక్షణను సోమవారం ప్రారంభించారు. స్థానిక ఎం ఆర్ పల్లి సర్కిల్లోని బేకర్స్ బై బ్యాండ్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తిరుపతి, ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ సహకారముతో 21, 22 తేదీల్లో మహిళలకు తణధాన్యాలతో కేకులు తయారుచేయు విధానంపై శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఇలాంటి వాటిని మహిళలు సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా ఎదుగుతూ, సమాజానికి ఆరోగ్యవంతమైన ఆహార ఉత్పత్తులను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత మహిళా వ్యాపారవేత్తల సమాఖ్య అధ్యక్షులు రాధిక, కార్యదర్శి అపర్ణ, ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యకులు కె.వి. చౌదరి, తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కె.మోహన్ కుమార్ రాజు, కార్యదర్శి వాసుదేవన్, పి.మధుసూధన్ రావు, తిరుపతి లోని ఔత్సాహిక మహిళలు 102 మంది పాల్గొన్నారు.



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న మేయర్

నేటి నుంచి మొబైల్ ఆధార్ క్యాంపులు

తిరుపతి టౌన్ : తిరుపతి నగరంలో మంగళవారం నుంచి 25వ తేదీ వరకు మొబైల్ ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా ఆధార్ కార్డు నమోదు, 5, 15 సంవత్సరాలు దాటిన బాల, బాలికలకు బయోమెట్రిక్ అప్డేట్ సేవలు పూర్తిగా ఉచితంగా పొందవచ్చునని కమిషనర్ పేర్కొన్నారు. ఆధార్ కార్డ్ ప్రింట్ కోసం రూ.30, ఇంటి చిరునామా మార్పు కోసం రూ.50, ఇంటి చిరునామాతో పాటు బయోమెట్రిక్ అప్డేడేట్ కోసం రూ.100 చెల్లించాల్సి ఉంటుందన్నారు. 2010 నుంచి 2016 సంవత్సరాల మధ్య ఆధార్ నమోదు చేసుకుని ఒకసారి కూడా అప్డేట్ చేసుకోని వారు ఏదైనా రుజువు సమర్పించి, ఆధార్ కార్డును అప్డేట్ చేసుకోవాలన్నారు. తిరుపతి ప్రజలు నూతన తిరుపతి జిల్లాగా తమ ఆధార్ కార్డ్ చిరునామాలో మార్చుకునేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఆధార్ క్యాంపు వివరాల కోసం వార్డు సచివాలయాన్ని లేదా వలంటీర్ ను సంప్రదించాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ సూచించారు.

ఎన్ఎంఆర్, మజ్దూర్ కార్మికులకు వేతనాలు స్థిరీకరణ

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

తిరుపతి జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఎన్ఎంఆర్ /మజ్దూర్ కార్మికులకు 2023–24 ఆర్థిక సంవత్సరం నకు సంబంధించి స్థిరీకరించిన వేతనాల రేట్లు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నందు తిరుపతి జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఎన్ఎంఆర్, మజ్దూర్ కార్మికులకు 2023–24 ఆర్థిక సంవత్సరం నకు సంబంధించిన కనీస వేతనాల రేట్ల స్థిరీకరణ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత అధికారులతో జిల్లా కనీస వేతనాల సమావేశం నిర్వహించి స్థిరీకరించడం జరిగింది. ఈ సంవత్సరం ఏప్రిల్1, 2023 నుండి అమలు అవుతాయని, దీని ప్రకారం అన్ స్కిల్డ్ కార్మికులకు గ్రామీణ ప్రాంతంలో రూ.512, మున్సిపల్ ప్రాంతంలో రూ.591 నగరపాలక సంస్థ పరిధిలో రూ.645, సెమీ స్కిల్డ్ కార్మికులకు గ్రామీణ ప్రాంతంలో రూ.538, మున్సిపల్ ప్రాంతంలో రూ.621, నగరపాలక సంస్థ పరిధిలో రూ.678, నైపుణ్యం కలిగిన స్కిల్డ్ కార్మికులకు గ్రామీణ ప్రాంతంలో రూ. 566, మున్సిపల్ ప్రాంతంలో రూ.652, నగరపాలక సంస్థ పరిధిలో రూ.713 గా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఉప కమిషనర్ కార్మిక శాఖ బాలు నాయక్, జిల్లా అధికారులు, కార్మిక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సనాతన హైందవ ధర్మం గొప్పది : జేఈవో

ప్రజాశక్తి - తిరుమల

ప్రపంచంలోని ధర్మాల్లో కెల్లా సనాతన హైందవ ధర్మం గొప్పదని టీటీడీ జేఈవో సదా భార్గవి అన్నారు. తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటి స్టేడియంలో సోమవారం కోటి హనుమాన్ చాలీసా పారాయణ మహా యజ్ఞం రథ యాత్రను జేఈవో ప్రారంభించారు. అనంతరం జేఈవో మాట్లాడుతూ సనాతన హైందవ ధర్మ ప్రచారానికి టీటీడీ పెద్దపీట వేస్తున్నదన్నారు. టీటీడీ సౌజన్యంతో శ్రీ హనుమాన్ దీక్ష పీఠం ఆధ్వర్యంలో కోటి హనుమాన్ చాలీసా పారాయణ మహా యజ్ఞం ప్రచార రథాలు ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో 2024 జనవరి 20వ తేదీ వరకు విస్తత ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. తిరుమలలో జనవరి 21వ తేదీన కోటి హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బహత్తర కార్యక్రమానికి టీటీడీ రూ.1.5 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ హనుమాన్ దీక్ష పీఠం స్వామీజీ శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్, విశ్వహిందూ పరిషత్ జాతీయ కార్యదర్శి రాఘవులు, డిపిపి కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

వచ్చే నెల 9వ తేదీ శనివారం నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను జయప్రదం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి ఐ. కరుణ కుమార్ కోరారు. శ్రీకాళహస్తి న్యాయస్థానం సముదాయంలో సోమవారం వివిధ శాఖల అధికారులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి కరుణకుమార్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబరు 9వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు. అన్ని శాఖల అధికారులు ఈ లోక్ అదాలత్ విజయవంతానికి సహకరించాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. రాజీమార్గమే రాజ మార్గంగా ఎన్నుకొని ఎక్కువ కేసులను పరిష్కరించడానికి దోహద పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి, జూనియర్ సివిల్ జడ్జి కష్ణప్రియ పాల్గొన్నారు.

మట్టి అక్రమ రవాణా అడ్డుకోండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి మండలం ఇనగలూరు చెరువులో మట్టి అక్రమ రవాణా అడ్డుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు సోమవారం శ్రీకాళహస్తి తహశీల్దారు ద్వారకనాథరెడ్డిని కలసి 'స్పందన'లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇనగలూరు చెరువు నుంచి ఇటుక బట్టీల కోసం నాలుగు ట్రాక్టర్లతో మట్టి అక్రమంగా తరలిస్తున్నారన్నారు. వీరు ఒక్కో ట్రాక్టరు రూ.800 వంతున విక్రయిస్తున్నారని తెలిపారు. ఈ మట్టి అక్రమ రవాణాలో కొందరి అధికార పార్టీ నేతల హస్తముందని ఆరోపించారు. మట్టి అక్రమ రవాణా అడ్డుకోక పోతే ఇనగలూరులో శాంతి భద్రతల సమస్య ఉత్పన్నమవుతుందని వారు హెచ్చరించారు. ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో శ్రీకాళహస్తి మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ చెలికం పాపిరెడ్డి, మాజీ సర్పంచ్ రామయ్య, మాజీ నీటి సంఘం అధ్యక్షులు చెలికం శ్రీనివాసులురెడ్డి, ఉప సర్పంచ్ జె.నాగరాజు, మాజీ సర్పంచ్ వెంకట్రమణ తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి ఆలయంలో భయం భయం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

కాకతాళీయంగా జరిగిన ఘటనలే ప్రస్తుతం శ్రీకాళహస్తీశ్వరాలంయలో ఉద్యోగులను ఆందోళన కలిగిస్తున్నాయి. స్థానిక శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉద్యోగులు క్షణం క్షణం భయం గుప్పిట్లో కాలం గడుపుతున్నారు. ఇందుకు ప్రధాన కారణం ఎనిమిది రోజుల వ్యవధిలో ముగ్గురు మృత్యువాత పడటమే. ఇలా చనిపోయిన వారిలో ఇద్దరు రెగ్యులరు ఉద్యోగులు... ఒక ఒప్పంద (బదులు) ఉద్యోగి ఉన్నారు. ఈ దఫా ఎవరి వంతు వస్తుందోనని ఆలయ ఉద్యోగులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇందుకు సంబంధించి వివరాలు పరిశీలిస్తే... శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో శానిటరీ విభాగంలో ఒప్పంద ప్రాతిపదికన పని చేసే బదులు ఉద్యోగి నరేంద్ర(35) ఈ నెల 14వ తేదీ సోమవారం ఆలయం లోపల కాలభైరవ స్వామి వద్ద విద్యుత్ ఘాతంతో దుర్మరణం చెందారు. ఆ తరువాత అదే విభాగంలో ఇన్ స్పెక్టరుగా పని చేస్తున్న రఘునాథరెడ్డి ఈ నెల 18వ తేదీ శుక్రవారం అన్నమయ్య జిల్లా

ఎనిమిది రోజుల్లో ముగ్గురి మృతి


రాజంపేట మండలం పరిధిలోని రోళ్లమడుగు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఇపుడు శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో అర్చకునిగా విధులు నిర్వర్తించే శ్రీపాదరావు గుండె పోటుతో మృతి చెందారు. ఎనిమిది రోజుల వ్యవధిలోనే ముగ్గురు ఆలయ ఉద్యోగులు మతి చెందడంతో మిగిలిన వారు ఆందోళనకు గురవుతున్నారు. నరేంద్ర మరణం తరువాత ఆలయంలో సంప్రోక్షణ చేయాలని ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్వయంగా ఓ ఆలయ అధికారికి సూచించారు. అందుకు ఆయన సరే అన్నారు. అయితే ఏ కారణంగానో సంప్రోక్షణ చేయించలేదు. సంప్రోక్షణ చేస్తే నరేంద్ర ఆలయంలో చనిపోయారని భక్తులు భావిస్తారని... అందుకోసం చేయకూడదని ఓ అధికారి చెప్పినట్లు తెలిసింది. ఈ సంఘటన తరువాత మరో ఇద్దరు ఆలయ ఉద్యోగులు మరణించడంతో ఆలయ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ఆలయంలో ఏదో శని ఆవరించిందని... శాంతి పూజలు చేయక పోతే మరిన్ని సంఘటనలు జరిగే ప్రమాదం ఉందని చర్చ నడుస్తోంది.

ముక్కంటి ఆలయ అర్చకుడు మృతి



శ్రీకాళహస్తీశ్వరాలయంలో అర్చకునిగా విధులు నిర్వర్తించే శ్రీపాదరావు (47) గుండె పోటుతో సోమవారం మృతి చెందారు. శ్రీకాళహస్తి పట్టణ శివారులోని బంగారమ్మకాలనీలో నివాసం ఉండే శ్రీపాదరావు 2007వ సంవత్సరంలో శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో పరిచారకునిగా విధుల్లో చేరారు. ఆ తరువాత పదోన్నతిపై ప్రస్తుతం ఇదే ఆలయంలో అర్చకునిగా విధులు నిర్వర్తించే వారు. ఈ క్రమంలో సోమవారం శ్రీపాదరావుకు గుండె పోటు వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే అతనిని శ్రీకాళహస్తి పట్టణ శివారులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ ఆయన చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.

ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాశక్తి-బాలాయపల్లి: మొబైల్ ఆధార్ క్యాంపుల్లో ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని గూడూరు ఆర్డీవో కిరణ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని మండలాలు, మున్సిపాలిటీల్లోనూ ఈనెల 22 నుంచి 25వ తేదీ వరకు మొబైల్ ఆధార్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నూతనంగా ఆధార్‌కార్డు నమోదు, 5 సంవత్సరాలు, 15 సంవత్సరాలు దాటిన బాల బాలికలకు తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ సేవలు పూర్తి ఉచితంగా పొందవచ్చునన్నారు. ఆధార్ కార్డు ప్రింట్ కోసం రూ.30, ఇంటి చిరునామా మార్పు కోసం రూ.50, ఇంటి చిరునామాతో పాటు బయోమెట్రిక్ అప్డేట్ కోసం రూ.100 రుసుం చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 2010 నుంచి 2016 సంవత్సరాల మధ్య ఆధార్ నమోదు చేసుకొని, ఆ తర్వాత ఒక్కసారి కూడా అప్డేట్ చేసుకోని వారు ఏదైనా రుజువు సమర్పించి తమ ఆధార్ కార్డును అప్డేట్ చేసుకోవాలని, ఇందుకోసం రూ.50 రుసుం చెల్లించాలని తెలిపారు. నూతనంగా ఏర్పడిన తిరుపతి జిల్లా పరిధిలోని పౌరులు తమ ఆధార్ కార్డు చిరునామాలో పాత జిల్లాల పేర్లను తిరుపతి జిల్లాగా మార్చుకునేందుకు అవకాశం కల్పించబడిందని, సమీపంలోని ఆధార్ క్యాంపు వివరాల కోసం సమీప గ్రామ, వార్డు సచివాలయాన్ని, వాలంటీర్లను సంప్రదించాలని తెలిపారు. తిరుపతి జిల్లాలో ఇప్పటివరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో 2,52,755 ఆధార్ సేవలను ప్రజలకు అందించడం జరిగిందన్నారు. డివిజన్ పరిధిలోని ప్రజలందరూ ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాతమ్మ కొలుపునకు మునికృష్ణయ్య విరాళం



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని కొత్త మంగళం పంచాయతీలోని మిట్టగాంధీపురం గ్రామంలో మాతమ్మ కొలుపునకు తిరుపతి రూరల్ మండలం మాజీ అధ్యక్షులు చిలమంద మునికృష్ణయ్య రూ.50 వేలు విరాళంగా అందించారు. సోమవారం మంగళం క్వార్టర్స్‌లోని మునికృష్ణయ్య నివాసంలో మిట్టగాంధీపురం గ్రామస్థులు ఆయన్ను కలిసి కొలుపునకు ఆహ్వానించారు. కొలుపు నిర్వహణకు తనవంతుగా రూ.50 వేలు అందించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మిట్టగాంధీపురం గ్రామస్థులు, వార్డు సభ్యుడు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

భౌతికశాస్త్రంలో నరేష్‌కు డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగపు పరిశోధక విద్యార్థి బొడిచర్ల నరేష్ కు డాక్టరేట్ ప్రదానం చేసినట్టు పరీక్షల నియంత్రణాధికారి మూడే దామ్లు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆచార్య పి. శ్రీధర్ రెడ్డి పర్యవేక్షణలో " సింథసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ ఆక్సైడ్ బేస్డ్ నానోస్ట్రక్చర్స్ ఫర్ అడ్వాన్స్డ్ అప్లికేషన్స్ " అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వివరించారు. నరేష్ పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా జర్నల్స్ లలో అనేక పరిశోధన పత్రాలను ప్రచురించినట్లు వెల్లడించారు. అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పరిశోధనా పత్రాలు సమర్పించారు. నరేష్ కు డాక్టరేట్ అవార్డు రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.



గిరిజనులకు అండగా యువనేస్తం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: రామలింగాపురం ఎస్టీ కాలనీ, బైరవ ఎస్టీ కాలనీల్లో సోమవారం యువనేస్తం ఆధ్వర్యంలో మహిళలతో సమావేశం నిర్వహించారు. యువనేస్తం అధ్యక్షులు మునిశేఖర్ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో యువనేస్తం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వినోద్, రాష్ట్ర మహిళా కోఆర్డినేటర్ మునెమ్మ, శ్రీకాళహస్తి మండల కోఆర్డినేటర్ నాగమణి, వెంకటేష్, సతీష్, హేమలత, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

ఆసక్తికరంగా అష్టావధానం

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో సోమవారం ప్రధానోపాధ్యాయులు శ్రీహరి అధ్యక్షతన తెలుగు పండితులు గండుపల్లి గోవిందయ్య నిర్వహణలో సతావధాని ఆముదాల మురళి అష్టావధానం ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషకు సంబంధించిన ప్రశ్నలు స్థానికత అంశాలపై వర్ణనాత్మక ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలు ఇచ్చి విద్యార్థులను ఆలోచింపజేశారు. ఎంఈవో సతీష్ బాబు, దేవానంద్ రెడ్డి, గోవిందయ్య, మురళి, గురుదేవ్, కిట్టన్న, జగదీష్ ప్రసాద్, ఎర్రయ్య, రంగయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

'టీటీడీపై దుష్ప్రచారాలు చేస్తే ఊరుకోం'



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తమ స్వార్థ రాజకీయ లబ్ది కోసం ప్రపంచ ప్రసిద్ధిగాంచిన టిటిడిని వాడుకోవడం దారుణమని, ఇకపై టిటిడిని విమర్శిస్తూ దుష్ప్రచారాలు చేస్తే ఊరుకోబోమని టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్లకిరణ్ హెచ్చరించారు. సోమవారం తిరుపతి ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చీర్ల కిరణ్ మాట్లాడుతూ హిందూ ధర్మ ప్రచారానికి నిలువెత్తు రూపంగా గతంలో భూమన కరుణాకర్ రెడ్డి చైర్మన్‌గా ఉన్న సమయంలో అనేక సంస్కరణ కార్యక్రమాలను టిటిడి ఆధ్వర్యంలో నిర్వహించారని, అలాంటి వ్యక్తిపై క్రిస్టియన్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా ముద్రవేసి అబద్ధపు ప్రచారాలు చేయడం శోచనీయమన్నారు. గతంలోనూ టిటిడి చైర్మన్‌గా వైవీ సుబ్బారెడ్డి నియమితులైతే ఆయనపై క్రిస్టియన్ అనే ముద్రవేసి అనేక ఆరోపణలు చేశారన్నారు. తిరుమల కాలినడక మార్గంలో చిరుతల నుండి శ్రీవారి భక్తులకు రక్షణ కల్పించాలన్న ఉద్దేశంతో అటవీశాఖ అధికారుల సూచనల మేరకు భక్తులకు కర్రలు ఇవ్వాలని నిర్ణయించడంపై అనేక దుష్ప్రచారాలను చేయడం దారుణమన్నారు. ఇటు టిటిడి కార్యనిర్వహణాధికారి ఏవీ ధర్మారెడ్డిపై బొట్టుపెట్టుకోరు అంటూ అబద్ధపు ప్రచారాలు చేయడం శ్రీవారి భక్తుల మనోభావాలతో పాటు, టిటిడి ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీస్తున్నాయన్నారు. ఇకపై స్వార్థ రాజకీయ లబ్ది కోసం ఎవరైనా టిటిడిని వినియోగించుకుంటే వారి అడ్రస్సులు వెతుక్కొని వారి ఇళ్ల వద్దకు వెళ్లి నిరసనలు చేయడానికి టిటిడి ఉద్యోగులు వెళతామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పవన్, ప్రధాన కార్యదర్శి శ్రీహరి, కోశాధికారి శివ, జల్లా శివ, సునీల్, మణికంఠ, మహిళా అధ్యక్షురాలు హేమలత, రుక్మిణి అనురాధ పాల్గొన్నారు.

ఉమెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

శ్రీవారి భక్తులకు, టీటీడీ ఉద్యోగులకు అవసరమైన సౌకర్యాలను స్థానిక వ్యక్తిగా ఉంటూ చైర్మన్‌గా రెండోసారి బాధ్యతలు చేపట్టిన ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిపై క్రిస్టియన్ అంటూ సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారాలు చేయడం బాధాకరమని టీటీడీ పద్మావతి ఉమెన్ అసోసియేషన్ అధ్యక్షురాలు బి.హేమలత వ్యాఖ్యానించారు. సోమవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. టీటీడీపై బురదజల్లే కార్యక్రమాలు చేస్తే ఊరుకోమన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అనురాధ, సంయుక్త కార్యదర్శి రుక్మిణి పాల్గొన్నారు.

తహశీల్దారు కార్యాలయం ఎదుట నిరసన



ప్రజాశక్తి-బాలాయపల్లి: తమ భూములకు డి-పట్టాలు ఇవ్వాలని కోరుతూ కోటంపేట గ్రామస్థులు సోమవారం తహశీల్దారు కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. గతంలో ప్రభుత్వం భూమిలేని పేదలకు గ్రామంలోని 42 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి 82 ఎకరాలను భూ పంపిణీ కార్యక్రమంలో పంపిణీ చేశారన్నారు. తాము అప్పులు చేసి భూములను చదును చేసుకుని సాగులోకి తీసుకొచ్చామని.. తమకు ఎలాంటి ఆధారాలు లేవంటూ రెవెన్యూ అధికారులు నిలదీయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. డి పట్టాలు ఇచ్చారు. డి రిజిస్టర్లో నమోదు చేయకుండా ప్రస్తుతం ఇబ్బందులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. తమకు ఇచ్చిన పట్టాలను డి-రిజిస్టర్లో ఎక్కించి తమ భూములకు సర్వహక్కులు కల్పించాలని కోరారు. అనంతరం తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు.

ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు రెండో పట్టణ పరిధిలోని ఐ.టి.ఐ కళాశాలలో 2023- 2024 సంవత్సరంలో ప్రవేశం కోసం మిగిలి ఉన్న మూడో విడత సీట్లకి దరఖాస్తు చేసుకోవాలని కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీరాములు తెలిపారు. ఈనెల 27వ తేదీలోపు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు ఈనెల 28న గూడూరు ప్రభుత్వ డీఎల్‌టీసీలో ఒరిజినల్ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ చేసుకోవాలని తెలిపారు. 30న ఐ.టి.ఐలో చేరాల్సిన అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో కళాశాలలో సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కోర్టులోని భూముల్లోకి ప్రవేశిస్తే చర్యలు



ప్రజాశకి-బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కుక్కంబాకం రెవెన్యూలో కోర్టు పరిధిలో ఉన్న భూమిల్లోకి ఎవరూ ప్రవేశించరాదని.. ప్రవేశిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తహశీల్దారు భార్గవి హెచ్చరించారు. సోమవారం కుక్కంబాకం గ్రామస్థులు సర్వే నెంబరు 81లోని భూముల్లో చెట్లు తొలగిస్తున్నారని సోమవారం తహశీల్దారుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ ఈ భూమికి సంబంధించి 30 సంవత్సరాలుగా కోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని తెలిపారు. ఆ భూముల్లో ప్రవేశిసే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రీసర్వేకు రికార్డులను సిద్ధం చేయాలి


బుచ్చినాయుడుకండ్రిగ-ప్రజాశక్తి: మండలంలో త్వరలో చేపట్టనున్న భూముల రీ సర్వే కోసం భూములకు సంబంధించిన రికార్డులను సిద్ధం చేయాలని తహశీల్దారు భార్గవి తెలిపారు. ఆమె సోమవారం కార్యాలయంలో భూముల రీసర్వేపై వీఆర్‌వోలు, సచివాలయాల సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. భూవివాదాలకు శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే రైతులకు ఓ వరమని, రైతులందరూ భూముల రీసర్వేకు సహకరించాలన్నారు. దీంతో పెండింగ్‌లో ఉన్న భూసమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో డీటీ చంద్రబాబునాయుడు, శివయ్య, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో కూలీలను పెంచాలి



ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని.. రోజుకు 5 వేల మంది పనిచేయాలని, ఎంపీడీవో నరసింహారావు తెలిపారు. సోమవారం ఉపాధి హామీ ఏపీవో భానుప్రియ, సిబ్బందితో ఉపాధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పనుల వద్ద నీరు, నీడ సౌకర్యాలతోపాటు, ప్రథమ చికిత్స కిట్లు ఉండేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: సర్వశిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతనం, ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సోమవారం స్థానిక ఎమ్మార్వో ఎదుట నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ హేమంత్ , కంప్యూటర్ ఆపరేటర్ రాధ, సీఆర్పీలు శ్రీరాములు, మధు, ప్రవీణ్, ఐఈఆర్పీలు వెంకటరమణ, రమణయ్య, స్టేట్ మెసెంజర్, యూనియన్ ప్రధాన కార్యదర్శి పాటూరి రవి పాల్గొన్నారు.

అందుబాటులో ఆధార్ సేవలు

ప్రజాశక్తి-దొరవారిసత్రం: ఈనెల 22వ తేదీ నుంచి జరుగనున్న ఆధార్ క్యాంపులను ప్రతిఒక్కరూ ఉపయోగించుకోవాలని ఎంపీడీవో సింగయ్య తెలిపారు. 22న పూలతోట సచివాలయం, 23న కొత్తపల్లిలో, 24న నెలబల్లి, 25న వేణుంబాకం, ఆధార్ క్యాంప్ ఉంటుందని పేర్కొన్నారు.

నిందితులను అరెస్టు చేయాలి



ప్రజాశక్తి -సత్యవేడు: రాచపాలెం కుమార్‌ను హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి వారి కుటుంబానికి న్యాయం చేయాలని సత్యవేడు అఖిలపక్ష పార్టీల నాయకులు డిమాండు చేశారు. సోమవారం స్థానిక సీఐటీయూ కార్యాలయ ఆవరణలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. సీపీఐ నాయకులు చిన్నిరాజ్, బీజేపీ నాయకుడు మునికష్ణ నాయకులు మహేష్, అరుణ్, సీపీఎం నాయకులు అరుణాచలం, రమేష్, మురళి, నాగార్జున, గౌరీ, వరాలు, గ్రీన్ అంబాసిడర్లు, నాయకులు, మునస్వామి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా పనిచేస్తేనే విజయం



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పంచాయతీ ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేసిన విధంగా రాబోవు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. పుత్తూరు రూరల్ మండలంలో వేపగుంట పంచాయతీలో వార్డు ఎన్నికల్లో 41 ఓట్ల మెజారిటీతో గెలిచిన భారతిని అభినందించారు. శాలువా కప్పి సన్మానం చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే పేద బడుగు బలహీన వర్గాలకు మరెన్నో సంక్షేమ పథకాలు తీసుకొస్తారని తెలిపారు. కార్యక్ర మంలో నాయకులు డీజీ ధనపాల్, రవికుమార్, బాలాజీ, జయ శేఖర్, బొబ్బిలి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ



ప్రజాశక్తి -ఏర్పేడు: పాపానాయుడుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తంబా సుబ్రహ్మణ్యం 78 మంది విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం పంపిణీ చేశారు.

ప్రిన్సిపల్ ఉమా, అధ్యాపకులు వెంకటసుబ్బమ్మ, డాక్టర్ నాదెండ్ల శాఖ శ్రీమన్నారాయణ, డాక్టర్ జలగం రామానుజులు, షమీర్, ఎన్ వి సురేష్, రాఘవరెడ్డి, శంకరప్ప, నారాయణరెడ్డి, అమరేశ్వర రెడ్డి, సువర్ణ, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తలకోనలో నూతన గోపురం ప్రారంభం



ప్రజాశక్తి-యర్రావారిపాలెం: ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీ తలకోన సిద్దేశ్వరస్వామి ఆలయంలో ఛైర్మన్ భూమిరెడ్డి వేణు గోపాల్‌రెడ్డి రూ.4 లక్షలు తన సొంత నిధులతో నిర్మించిన సిద్దేశ్వరి అమ్మవారి విమాన గోపురాన్ని జీర్ణోద్ధరణ చేసి సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈవో జయ కుమార్, వైసీపీ నాయకులు ఎంఆర్సి రెడ్డి, మాజీ ఛైర్మన్ రెడ్డి అప్ప రెడ్డి, చెంగల్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, కోటిరెడ్డి, ఎంపీటీసీ చంద నారెడ్డి, ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి , జయంతు, నాగిరెడ్డి, సర్పంచులు పాల్గొన్నారు.

జీవిత బీమా ఏజెంట్ల సమావేశానికి తరలిరండి



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : విజయవాడలో వచ్చే నెల 26 నుంచి మూడు రోజుల పాటు జరగ నున్న అఖిల భారత జీవిత బీమా సంస్థ ఏజెంట్ల సమావేశం జయప్రదం చేయా లని ఆ యూనియన్ కార్యదర్శి మేళాగారం సుబ్ర హ్మణ్యంరెడ్డి కోరారు. శ్రీకాళహస్తి జీవిత బీమా సంస్థ కార్యాల యంలోని అతిథి గృహంలో సోమవారం యూనియన్ అధ్యక్షులు సన్నారెడ్డి నారా యణరెడ్డి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వ హించారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కోట: గూడలిలోని ప్రకాశం కాలనీకి చెందిన యనమల వెంకటేశ్వర్లు మృతి చెందడంతో తక్షణ సాయంగా అధికారులు సోమవారం రూ.10 వేలు మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు. సెక్రటరీ కిరణ్ కుమార్, జడ్పీటీసీ కోటయ్య పాల్గొన్నారు.

లాడ్జిలో ఉరేసుకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: లాడ్జిలో ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలోని అజంతా లాడ్జిలో చెన్నైకి చెందిన అరుణ్ గణేష్ (41) శనివారం గది అద్దెకు తీసుకున్నాడు. సోమవారం ఉదయం తలుపులు తెరవకపోవడంతో సిబ్బంది పోలీసులకు సమాచారం అందించి తాళాలు తొలగించి చూడగా ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. పోలీసులకు లభించిన ఆధారాలతో బంధువులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుంతలో పడి బాలుడి...



ప్రజాశక్తి-తిరుపతి సిటీ: నీటి గుంతలో పడి ఓ బాలుడు మృతిచెందిన సంఘటన సోమవారం హరిపురం కాలనీలో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. హరిపురం కాలనీలో మధ్యప్రదేశ్‌కు చెందిన వలస కూలీ కుమారుడు అభి (18 నెలలు) బాలుడు ఆడుకుంటూ లిఫ్ట్ కు తవ్విన నీటి గుంతలో పడిపోయాడు. బాలుడు కనిపించక పోయేసరికి చుట్టుపక్కల వెతికారు. గుంతలో బాలుడు తేలియాడుతూ కనిపించడంతో వెంటనే రుయాకు తరలించారు. బాలుడు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకొని మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రుయాకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏటీఎంలో మంటలు



ప్రజాశక్తి-తిరుపతి సిటీ: జీవకోనలోని ఎస్బీఐ ఏటీఎంలో సోమవారం అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. గమనించిన చుట్టుపక్కల వారు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వివరాలు తెలియాల్సి ఉంది.

పేకాట స్థావరాలపై దాడులు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధి హైవేలోని ఓ హోటల్‌పై, ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చార్మినార్ హోటల్, ఏర్పేడు వద్ద పేకాట స్థావరాలపై సోమవారం పోలీసులు మెరుపు దాడి చేశారు. దాడిలో 22 మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసి వారి నుంచి రూ.2,78,500 నగదు, పలు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి రిమాండ్ తరలించారు.

శ్రీధర్‌రెడ్డి దాతృత్వం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : ప్రముఖ సంఘ సేవకుడు సామాను శ్రీధర్ రెడ్డి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అరవకొత్తూరు సమీపంలో వెలసిన కనికలమ్మ ఆలయం వద్ద తాగునీటి బోరు నిర్వహణకు శ్రీధర్ రెడ్డి సోమవారం రూ.1.30 లక్షలు విరాళంగా అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఈ విరాళం స్వీకరించారు. వీరు దాత సామాను శ్రీధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేశారు. హరీష్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యం ప్రధానం



ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్రం రీసర్చ్ అసోసియేట్ డాక్టర్ టి.చైతన్య సామాజిక సంబంధాలను మెరుగు పరచుకోవడంలో మానసిక ఆరోగ్య ప్రాముఖ్యత అనే అంశంపై శ్రీ పద్మావతి బాలికల హైస్కూల్ లో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో సామాజిక సంబంధ బాంధవ్యాలు మెరుగుపడాలంటే సత్సంబంధాలను పెంపొందించుకోవడం ప్రస్తుత సమాజ పరిస్థితుల్లో చాలా అవసరమని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు, ఇతర ఉపాధ్యాయులు, మహిళా అధ్యయన కేంద్ర రీసెర్చ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

మాలతీ చందుర్ స్మారక ధర్మనిధి సదస్సు



ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ మాలతీ చందుర్ స్మారక ధర్మనిధి సదస్సు సావేరి అతిథి గహంలో సోమవారం నిర్వహించారు. తెలుగుశాఖ అధ్యక్షులు ఆచార్య కొలకలూరి మధుజ్యోతి అధ్యక్షత వహించారు. 2015లో వచ్చిన ఆలోచన 2017లో కార్యరూపం దాల్చి నేటికీ నిరాటంకంగా కొనసాగటం ఆనందదాయకమని అన్నారు. స్మారక ధర్మనిధి సదస్సుతో ఏటా మాలతీ చందూర్ కి సాహిత్య నివాళిని అర్పించడం తెలుగు శాఖకు అదష్టమన్నారు. యు.జి, పి.జి విద్యార్థినులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో డాక్టర్. వై. సుభాషిణి, డాక్టర్.బి.లక్ష్మీ ప్రియ, వివిధ విభాగాల ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మహిళా కళాశాలలో సాహితీ సదస్సు

ప్రజాశక్తి-గూడూరు టౌన్: తిరుమల తిరుపతి దేవస్థానం అన్నమాచార్య ప్రాజెక్ట్, దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం గూడూరు పట్టణంలోని డి.ఆర్.డబ్ల్యు మహిళా కళాశాలలో తాళ్లపాక అన్నమాచార్య సాహితీ సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల కమిటీ సభ్యులు డాక్టర్ జనార్దన్‌రెడ్డి తెలిపారు. అనంతరం అన్నమాచార్య సంగీత కార్యక్రమం ఉంటుందని.. ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO. 96 / 2023

Union Bank of India, Gudur,
(Rep. by its Branch Manager). ....వాది

Vs

1. Embeti Prabhakar & another ...ప్రతివాది

To
Papareddy Purushotham Reddy(D.2)
S/o Rajarami reddy, R/o Zamin Kothapalem Village, Vakadu Mandal,valemedu post, Tirupati Dist.

దావా నోటీసు

పై నెంబరు దావాలో పరిహారం లోను రికవరీ నిమిత్తం వాది మీ మీద దావ దాఖలు చేసి వున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తము తేది. 13-09-2023కి వాయిదా వేసి వున్నారు. కావున వాయిదా రోజు ఉదయము 10.30 గంటలకు మీరు స్వతహాగాగాని, సంపూర్ణముగా సంజాయిషి పొందిన అన్ని ప్రశ్నలకు ఉత్తరములు చెప్పగూడిన ప్లీడరు ద్వారాగాని పై కోర్టులో హాజరై ఆక్షేపణలు వున్నా యెడల తెలుపుకోవచ్చును. లేనియెడల పై విషయము మీ పరోక్షములో తీర్మానించబడును.

ఇట్లు,
చిల్లకూరు రఘునాథరెడ్డి,
వాది తరపు న్యాయవాది.

మహారాజశ్రీ ఘనమైన సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు గూడూరు

H.M.O.P.NO. 67/ 2020

గొల్లపూడి విజయ ....పిటీషనరు

ఎదిరి

భాస్కరన్ కార్తికేయన్ ....రెస్పాండెంట్

టు
1) భాస్కరన్ కార్తికేయన్,
తండ్రి భాస్కరన్, సున్నపుబట్టి, తడ గ్రామం, తడ మండలం, తిరుపతి జిల్లా.

పై నెంబరు పిటీషనులోని పిటీషనర్ రెస్పాండెంట్ నుండి విడాకులు మంజూరు చేయమని పై తెలిపిన ఘనమైన కోర్టువారిని ప్రార్థించగా పై నెంబరు పటీషన్‌లోని రెస్పాండెంటు వైన నీకు నోటీసు జారీ కానందున నీకు పత్రికా ముఖంగా నోటీసును జారీ చేయుటకు ఆదేశాలు కోర్టువారు జారీ చేసినారు. పై నెంబరు పిటీషన్‌ను తేది.23-08-2023 దినముకి వాయిదా వేసియున్నారు. కావున మీకు ఏదైన ఆక్షేపణలున్న యెడల తేది.23-08-2023 ఉదయం 10.30 గం॥లకు ప్రత్యక్షంగా గానీ, వకీలుద్వారా గానీ హాజరయి తెలుపుకోవలసినది. అట్లు కాని యెడల పై నెంబరు పిటీషన్‌లో పరోక్షంగా తీర్మానించ బడునని ఈ నోటీసు మూలముగా మీకు తెలియజేయడమైనది.

ఇట్లు,
అల్లి విజయభాస్కర్ బి.ఎస్.సి, బి.ఎల్,
పిటీషనరు తరపున న్యాయవాది, గూడూరు

మహారాజశ్రీ ఘనమైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు గూడూరు

O.S.NO. 141/ 2021

పార్లపల్లి పరంధామి రెడ్డి ....వాది

ఎదిరి

చుండూరు విజయ మరియు వగైరాలు ....ప్రతివాదులు

టు
1) చుండూరు అరుణ్ కుమార్ (2వ ప్రతివాది)
తండ్రి లేట్ రఘురామయ్య, మాళవ్యనగర్, పడమర గూడూరు, తిరుపతి జిల్లా.
2) చుండూరు సుప్రజ (4వ ప్రతివాది)
తండ్రి లేట్ రఘురామయ్య, మాళవ్యనగర్, పడమర గూడూరు, తిరుపతి జిల్లా.

పై నెంబరు దావాలోని వాది ప్రతివాదులపై తనకు రావలసిన ప్రోనోటు బాకీ పరిష్కారం నిమిత్తం దావా వేసి ఉండగా సదరు దావాలోని పైన తెలిపిన రెండవ మరియు నాల్గవ ప్రతివాదులైన మీకు కోర్టుద్వారా నోటీసులు జారీ కానందున పత్రికా ముఖంగా నోటుసు కొరకు ప్రకటించబడినది. సదరు విషయమై పైన తెల్పిన దావా పైన తెల్పిన కోర్టులో తేది.5-9-2023 దినమునకు వాయిదా వేసియున్నారు. కావున మీకు ఏదైన ఆక్షేపణలున్న యెడల తేది.5-9-2023 ఉదయం 10.30 గం॥లకు ప్రత్యక్షంగా గానీ, వకీలుద్వారా గానీ హాజరయి తెలుపుకోవలసినది. అట్లు కాని యెడల పై నెంబరు దావాలో పరోక్షంగా తీర్మానించబడునని ఈ నోటీసు మూలముగా మీకు తెలియజేయడమైనది.

ఇట్లు,
అల్లి విజయభాస్కర్ బి.ఎస్.సి, బి.ఎల్,
వాది తరపు న్యాయవాది, గూడూరు

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE:GUDUR
I.P No. 16 / 2023

Pattukota Srinivasulu ..... Petitioner

VS

1.YadanaparthiBujjamma and 58 others .....Respondents

NOTICE TO RESPONDENTS BY WAY OF SUBSTITUTE SERVICE

1.YadanaparthiBujjamma, W/o.Late Narasa Reddy,
2.Chinnambeti Sudhakar, S/o.LateSubbulaiah,
3.Chinnambeti Surekha, W/o. Sudhakar
4.MadanambetiKistamma,W/o.LateSubbulaiah,
5.Madanambeti Mallikarjun, S/o. Late Ramanaiah,
6.Madanambeti Suma, W/o.Mallikarjun,
7.Nanu Hymavathamma, W/o.Late Sudhakar reddy,
8.Manda Gowramma,W/o.Syammohanreddy,
9.Kapuluru Gopi,W/o. Venu,
10.Nimatham Suresh,S/o.Ramasubbulaiah
11.Achari Mani,S/o.Lakshmaiah,
12.Nimatham Navaneethamma,W/o.Krishnaiah,
13.Thalati Sudhakar,S/o.Late Subramanyam,
14.Annameti Eswaramma,W/o.Subbarayulu,
15.SD.Vaheedamma,W/o.Ameer basha,
16.SD.Gousemohiddin,@ Siddaiah,S/o.Ameer basha,
17.SD.Ebrahim Basha,S/o.Ameer basha.
18.Madanambeti Ravichandra,S/o.Anandaiah
19.Arusuru Prabavathamma,W/o.Subramanyam
20.Shaik Baabulu,S/o.Kadar basha
21.Angalagunta Jayamma,W/o. Gopalaiah,
22.Madanambeti Vallemma,W/o.LateJayaiah
23.Pattukota Suresh,S/o. Late Rajaiah,
24.Pattukota Chenchaiah,S/o.Masthanaiah
25.Pattukota Dasaradaramaiah,S/o.Jagannadham,
26.Konduru Lakshmaiah,S/o. Gurappa Achari,
27.Siddavaram Ravi varma,S/o.Jayaramaiah,
28.Siddavaram Surendra,S/o.Jayaramaiah,
29.Arusuru Venkateswarlu,S/o.Ramanaiah
30.Vemuru Balakrishna,S/o.Sundararamaiah,
31.Vemuru Srinivasulu,S/o.Sundararamaiah,
32.Chinnambeti Thulasi krishna,S/o.Ramaiah,
33.Bochu Nagooraiah,S/o.Masthanaiah
34.Bochu Jyothi,W/o.Masthanaiah,
35.YadanaparthiSiva prasad reddy, S/o.Late Narasa Reddy
36.PattukotaMasthanaiah, S/o P.Chenchaiah,
37.Aabaku Subbulamma, W/o Chenchu Krishnaiah,
38.Madanambeti Kanthamma, W/o Late Chenchu Krishnaiah,
39.Madanambeti Ravi,S/o Late Chenchu Krishnaiah,
40.Chinnambeti Mallikarjun, S/o Balaramaiah,
41.Tirakanam Subramanyam, S/O T.Chenchu Ramaiah,
42.Chinnambeti Anasuyamma,W/o Late Ankaiah,
43.Thota Yellaiah,S/o Late Muneelaiah
44.MadanambetiVisalakshmamma,W/o Anandaiah
45.KesaramVijayamma, Husband's name not known
46.Manikala Chenchamma,W/o M.Srinivasulu
47.KrishnagiriAmbika,W/o K.Sivaiah,
48. Arusuru Rajeswari, W/o A.Suresh
49. Kota Srinivasulu reddy,S/o Sesha reddy,
50.Madanambeti NalakshmmaW/o Late Radhaiah
51.Arusuru Pushpa,W/o Venkataprasad,
Respondent No.1 to 51 are residing at Annamedu Village And Post, Naidupeta Mandal, SPSR Nellore District, Presently Tirupathi District.
52.AnnametiAdemma,W/o.Balakrishnaiah,
Hindu, aged about 55 years, Business.
Residing at CiyyavaramVillage, Srikalahasthi Mandal, Tirupathi District.
53.AngalaguntaVenkateswarlu,S/o.Kistaiah
54.AngalaguntaKistaiah,S/o.Muniramaiah
Respondent no.53&54 are Residing at RajagopalapuramStreet,Naidupeta Town and Mandal,Tirupathi District.
55.Challa Janakiramaiah,S/o Ramanaiah,
Residing at GoodaliVillage,Chittamur Mandal,SPSR Nellore District.
56.Lodari Manohar, S/o Late Veeraiah,
Residing at Agraharam Village,Ozili Mandal, Tirupathi District.
57.SiddavaramBujjaiah, S/o Venkata seshaiah,
58.Arusuru Jayamma, W/o Ramanaiah
59. Ponneru Chiranjeevi, Fathers name not known,
NO. 57 to 59 are residing at Marlapalli Village,
Naidupeta Mandal,Tirupathi District.

Take notice that the petitioner has filed the above Suit. Petitioner filed the above suit against Respondents for declared as Insolvent.which stands posted to above matter on 29-08-2023 for your appearance.Hence you are here by required to appear before the above named court on the aforesaid date at 10.30 a.m. onwards either in person or through an advocate and file your objections else the matter will be dicided as exparte.

Hearing date:29-08-2023

V. CHENCHU KRISHNAIAH,
ADVOCATE, VENKATAGIRI,
CONTACT NO:9985398129.